నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం,
మార్చి 02
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# భగ్గుమంటున్న ఎండలు



**వాతావరణంలో పెరిగిన ఉష్ణోగ్రతలు**

**మార్చి 15 నుండి ఒంటి పూట బడులు ?**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఎండలు అధికం కాగా సామాన్య ప్రజానీకం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎండల ధాటికి రోజు వారీ కూలీ పనులకు వెళ్లే కూలీలు, తోపుడుబండ్ల వ్యాపారులు పడుతున్న అవస్థలు ఎక్కువే. అలాగే ఉపాధి హామీ కూలీలు సైతం ఎండల తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు. కూలీలకు సమ్మర్ సీజన్ పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్దమైంది. త్వరలోనే ఉపాధి కూలీలు పని చేసే ప్రాంతాలలో టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తదితర సామాగ్రితో పాటు మజ్జిగను సైతం అందిస్తారని తెలుస్తోంది. అయితే పెరుగుతున్న ఎండల ధాటికి విద్యార్థులు గత కొద్దిరోజులుగా ఒంటి పూట బడులపై ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు. అందుకే మొత్తం మీద ప్రభుత్వం మార్చి నెల 15 వ తేదీ నుండి ఒంటి పూట బడులను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్దమైందని సమాచారం. అలాగే మార్చి 17 నుండి పదవ తరగతి పరీక్షలు ఏపీలో ప్రారంభం కానున్నాయి.




# నిర్లక్ష్యానికి నిలువుటద్దం..ఆ కాలేజ్..

**హాల్ టికెట్టులో ఒక అడ్రస్, పరీక్షా కేంద్రం మరో అడ్రస్.**

**ముందస్తు సమాచారం ఇవ్వని కాలేజీ యాజమాన్యం.**

**తీవ్ర ఇబ్బందులు పడ్డ విద్యార్థులు.. పట్టించుకోని అధికారులు.**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్**

పట్టణంలో ఆ కాలేజీ పరీక్ష కేంద్రానికి వెళ్లిన విద్యార్థులు గందరగోళానికి గురయ్యారు. హాల్ టికెట్ లో ఉన్న అడ్రస్ ఒకచోట పరీక్షా కేంద్రం మరోచోట ఉండటంతో ఆఖరి

మిగతా 2లో




# వాహనదారులకు పోలీసుశాఖ షాక్

**అమల్లోకి వచ్చిన భారీ జరిమానాలు**

**బెంబేలెత్తుతున్న వాహనదారులు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో వాహనదారులకు పోలీసుశాఖ షాకిచ్చింది. మోటారు వాహనాల చట్టం అమల్లో ఉన్నప్పటికీ అందులో నిబంధనల్ని పాటించకుండా యథేచ్ఛగా రహదారులపై వాహనాలు నడుపుతున్న వారిపై కొరడా ఝుళిపించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ మేరకు తాజాగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను చూపిస్తున్నారు. దీంతో శనివారం నుంచి వాహనాలు నడిపేవారు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్ సహా అన్ని పత్రాలు, హెల్మెట్ తీసుకుని వెళ్లాల్సిందే. రాష్ట్రంలో రహదారులపై

మిగతా 2లో



# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులు అప్రమత్తంగా ఉండండి




- కౌంటింగ్ అధికారులను ఆదేశించిన రిటర్నింగ్ అధికారి
- కౌంటింగ్ సిబ్బంది, అధికారులకు శిక్షణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణా – గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్లు నిరంతరం అప్రమత్తతతో లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగ లక్ష్మీ కౌంటింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులు, పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. శనివారం

మిగతా 2లో

## శాస్త్రీయ వైజ్ఞానాభివృద్ధి ద్వారానే మానవాభ్యుదయం

- కన్నా స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం
- కన్నా విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ కన్నా మాస్టర్



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**
అదిమమానవుడి నుండి నేటి ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం వరకు మనిషి ఎదుగుదలకు ఎందుకు? ఎలా? ఏమిటి? అన్న ప్రశ్నల నుండి వైజ్ఞానాభివృద్ధి చెందిందని విద్యార్థి దశలో సృజనాత్మకతో కూడిన శాస్త్రీయ ఆలోచనలకు శ్రీకారం చుట్టి దేశం గర్వించదగ్గ మేధోసంపన్న విద్యార్థులుగా ఎదగాలని కన్నా విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ కన్నా మాస్టర్ పేర్కొన్నారు. స్థానిక రైలుపేటలోని కన్నా ఉన్నత పాఠశాల లో సర్ సివి రామన్ జయంతి పురస్కరించుకొని "జాతీయ సైన్స్ దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. తొలుత సర్ సివి రామన్ ప్రాంగణంలో ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం విద్యార్థులు రూపొం దించిన 300కు పైగా భౌతిక, రసాయక, వృక్ష, మానవ, జీవశాస్త్రాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కన్నా మాస్టర్ మాట్లాడుతూ సైన్స్ బోధనాంశాల ను నేర్వ టంతో పాటు మోడల్స్, ప్రయోగాలు ద్వారా విద్యార్థుల జ్ఞాపకశక్తి శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ "వికసిత్ భారత్" లక్ష్యాలకు అనుగుణంగా దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో అగ్ర దేశాల సరసన నిలుస్తున్నదన్నారు. విద్యార్థులు ఐన్‌స్టీన్, న్యూటన్, మేరీ క్యూరీ, ఏపీజే అబ్దుల్ కలాం, జగదీష్ చంద్రబోస్, వంటి శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు శ్రీదేవి, సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగిన నైపుణ్య మెరుగుకోసం శిక్షణ తరగతులు





**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**
విద్యార్థుల అనుభవాలను మెరుగుపరచడానికి, బోధన సామర్థ్యతను మెరుగుపరచడానికి అధునాతన డిజిటల్ మౌలిక సదుపాయాలను అన్వేషణ కోసం దుగ్గిరాల గ్రామం లోని బాలుర పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మీద నెలరోజుల పాటు అవగాహన కార్యక్రమాన్ని రొటేషన్ పద్ధతిలో నిర్వహిం చేందుకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటూ భవి ష్యత్తు కాలంలో రోబోటిక్స్ ప్రధాన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో దీనికి ముందుగానే ఆంధ్రప్రదేశ్ సౌజన్యంతో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

శిక్షణలో బేసిక్ ఎలక్ట్రానిక్స్ ఐఓటి టీచింగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రాథమిక ఎలక్ట్రా నిక్స్ గురించి నేర్చుకోవడం సొంత ప్రాజెక్టులను సృష్టించడం అదనాతన డిజిటల్ మౌలిక సదుపాయాలను అన్వేషణ కోసం. ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో శిక్షణను ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.లక్ష్మీనారాయణ. పాఠశాల ఉపాధ్యాయులు ఇన్ఫోసిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ జబ్బులను తొలి దశలోనే గుర్తించొచ్చు : నెఫ్రాలజిస్ట్ డాక్టర్ చింతా రామకృష్ణ

**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :** మూత్రపిండ బాధితులను తొలి దశలోనే గుర్తించి చికిత్స అందించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్ను రూపొందించినట్లు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రామకృష్ణ తెలి పారు. సైన్స్ డే సందర్భంగా హిందూ ఫార్మసీ కళాశాలలో జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కిడ్నీ పని తీరు, సమస్యలున్నాయేమో తెలుసుకోవడానికి ఆసుపత్రిలో రెండు గంటల సమయం పడుతుం దన్నారు. అదే పరీక్షలను ఈ యాప్ సాయంతో 30 సెకండ్ల వ్యవధిలోనే పూర్తి చేసి ఫలితాలు తెలుసుకోవచ్చన్నారు. నూతన ఔషధాల ఆవిష్కరణలో ఫార్మసీ విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. అనంతరం



ఉత్తమ పరిశోధనా పత్రాలు సమర్పించిన విద్యార్థులకు నగదు బహు మతులను అందజేశారు. కళాశాల పాలకమండలి అధ్యక్షుడు రంగరాజు, ప్రిన్సిపల్ నాగభూషణం, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ చింతా రామకృష్ణను సన్మానించారు.

## దుగ్గిరాలలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న కె.వివేకానంద

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శి కె.వివేకానంద స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. శనివారం వేకువఝామున నుండే గ్రామంలోని రోడ్లపై తిరుగుతూ పారిశుధ్యంపై దృష్టి పెట్టారు. వార్డుల్లో క్లాప్ మిత్ర లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇంటి యజమాలను తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాల్సిందిగా యజమాను లకు అవగాహన కల్పిస్తున్నారు.గ్రామం లోని 4200 కుటుంబాల నుండి సేకరిం చిన చెత్త నుండి ఎరువులను తయారు చేసి తక్కువ ధరకే ప్రజలకు అందు బాటులోకి



ఉంచుతున్నారు. గ్రామంలో పరిశుభ్రతతో పాటు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు గ్రామంలో తడి చెత్త పొడి చెత్త రోడ్లపై వేయరాదని, గ్రామంలో చెత్త చెదారం లేని రోడ్లుగా తీర్చిదిద్దేందుకు. గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గం శాసన సభ్యులు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆశయాలకు అనుగుణంగా స్వచ్ఛ దుగ్గిరాలను తీర్చిదిద్దేందుకు. తడి చెత్త పొడి చెత్తను క్లాప్ మిత్రు లకు అంద జేసేందుకు మనమంతా ముందుకు నడ ద్దామనే ఆలోచన గ్రామ ప్రజలలో కలగడం విశేషం. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ స్వరూప రాణి ఈవో పీ ఆర్ డి కె.జె.నెహ్రూ స్వచ్ఛభారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ఉన్నం రాజేష్ క్లాప్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛనుల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్



**వినుకొండ మేజర్ న్యూస్**
మార్చి 2025 నెలకు సంబంధించిన NTR. భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పరిశీలించి 100% పింఛన్ల పంపిణీ చేయాలని సిబ్బంది కి సూచనలు జారీ చేసి దగ్గరుండి పింఛన్లు పంపిణీ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ యం. సుభాష్ చంద్రబోస్ తెలియజేసినారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో ఘనంగా సైన్సు డే వేడుకలు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**
స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో నేషనల్ సైన్సు డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం. వి. నాగభూషణం తెలిపారు. ఈ సంవత్సరం ప్రతిపాదించిన థీమ్ సైన్సు ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్, ప్రమోటింగ్ గ్రీన్ టెక్నాలజీ అనే అంశంపై వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తాము చేస్తున్న పరిశోధనల గురించి పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి తమ కళాశాల కమిటీ మెంబర్ ఎస్.వి.ఎస్. లక్ష్మీనారాయణ , పి.జి. కళాశాల ఎం.బి.ఎ డైరెక్టర్ డా.రమణ, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల డీన్ డా.సతీష్, నరసరావుపేట ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మసీ ఫార్మకాలజీ విభాగాధిపతి ఎన్. కోదండరాం తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. సాయంత్రం నిర్వహించిన వాలిడిక్టరి ఫంక్షన్ లో కళాశాల ప్రముఖులు సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి సైన్సు డే ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల కార్యదర్శి డా.ఎస్.మధు సూదనరావు మాట్లాడుతూ ఈ సమావేశానికి విచ్చేసిన విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేశారు . ముఖ్య అతిథిగా విచ్చేసిన వేదాంత హాస్పిటల్ ఎం.డి. డా.సి.హెచ్. రామకృష్ణ, ఎం.డి ..డి.ఎం. మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో తాము సి కే డి ( క్రోనిక్ కిడ్నీ డిసీస్ ) నిర్ధారణ, చికిత్స కొరకు పరిశోధనలు చేసి కనుగొన్న సాఫ్ట్వేర్ లను గురించి విద్యార్థులకు వివరించారు. ఫార్మసీ విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించి నూతన ఔషధాలను కనిపెట్టాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఉత్తమ పరిశోధనా పత్రాలకు ప్రథమ (రూ. 5000/-)




ద్వితీయ (రూ.3000/-), తృతీయ (రూ.2000/-) బహుమతులను ముఖ్య అతిధి ద్వారా అందచేశారు. అనంతరం కళాశాల యాజ మాన్యం, ముఖ్యఅతిథిని, న్యాయ నిర్ణేతలను శాలువ, మొమెంటో లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా కళాశాల ఫార్మా కెమిస్ట్రీ హెచ్.ఓ.డి. డా.ఆర్.గోవిందరాజన్, సహచర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.పి.సీతారామయ్య తదితర అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనదారులకు పోలీసుశాఖ షాక్

(మొదటి పేజీ తరువాయి)

వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, లారీలు, ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లపై మోటారు వాహన చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇప్పటివరకూ నిబంధనలపై అవగాహన కల్పించామని, రేపటి నుంచి భారీ జరిమానాలు తప్పవని పోలీసులు ప్రకటించారు. అంతే కాదు ఏ నిబంధన ఉల్లంఘిస్తే ఎంత జరిమానా విధిస్తారో కూడా వివరాలు వెల్లడించారు. దీని ప్రకారం హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే వారితో పాటు వెనుక సీట్లో కూర్చొన్న వారికి సైతం వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధిస్తారు. ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపితే మొదటిసారి 2 వేలు, రెండోసారి 4 వేలు జరిమానా విధిస్తారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5 వేలు జరిమానా కట్టాల్సి ఉంటుంది. పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోతే 1500 జరిమానా ఉంటుంది. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ వాడితే తొలిసారి 1500, రెండోసారి 10 వేలు జరిమానా విధిస్తారు. ఆటోవాలాలు యూనిఫాం లేకుండా వాహనం నడిపితే తొలిసారి 150, రెండోసారి 300 జరిమానా విధిస్తారు. వాహనాలు రిజిస్ట్రేషన్ లేకుండా, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకోకుండా నడిపితే తొలిసారి 2 వేలు, రెండోసారి 5 వేలు జరిమానా విధిస్తారు. అతి వేగంగా వాహనం నడిపితే వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు. బైక్ పై ట్రిపుల్ రైడింగ్ చేస్తే వెయ్యి రూపాయలు జరిమానా ఉంటుంది. వాహనాల రేసింగ్, వేగం పెంచే ప్రయత్నాలు చేస్తే తొలిసారి 5 వేలు, రెండోసారి 10వేలు గాజరిమానా విధిస్తారు. కాబట్టి ఇవన్నీ పాటించాల్సిందేనని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

## నిర్లక్ష్యానికి నిలువుటద్దం..ఆ కాలేజ్..

(మొదటి పేజీ తరువాయి)

నిమిషంలో అయోమయంలో పడ్డారు. చివరి నిమిషంలో వెళ్లి విద్యార్థులకు పరీక్షా కేంద్రం ఇక్కడ కాదు అని తెలవడంతో ఉరుకులు పరుగులతో వెళ్లే దుస్థితి దాపురించింది. పరీక్షా కేంద్రం మారిస్తే ముందస్తు సమాచారం ఇటు కాలేజీ యాజమాన్యం కానీ అటు బోర్డు కానీ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల తీరు పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇలా పరీక్షా కేంద్రం మార్చడం వల్ల అక్కడికి వెళ్లే లోపు సమయం కోల్పోతే దానికి బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. పరీక్షా సమయంలో అధికారులు కాలేజీ యాజమాన్యం ప్రవర్తించిన తీరు ఏమీ బాలేదు అన్నారు.

## ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులు అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక ఏసి కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్ లో రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, కృష్ణ జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ లతో కలసి శాసన మండలి కౌంటింగ్ కేంద్రంలో విధులు కేటాయించిన ఓట్ల లెక్కింపు సిబ్బంది, టేబుల్ సూపర్వైజర్లు, రో ఇన్చార్జ్ లు, పర్యవేక్షణ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల బ్యాలెట్ పేపర్ల లెక్కింపు లో పూర్తి ఏకగ్రతతో సమర్ధవంతంగా కౌంటింగ్ సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. చెల్లుబాటు అయ్యే ఓట్లు, చెల్లని ఓట్లు కు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలపై కౌంటింగ్ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండి కౌంటింగ్ సమయంలో ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

టేబుల్ సూపర్వైజర్లు, రో ఇన్ చార్జులు నిరంతరం కౌంటింగ్ విధానంను పర్యవేక్షిస్తూ కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు, సహాయం అందించాలన్నారు. బ్యాలెట్ బ్యాక్స్ లు ఓపెన్ చేయుట, బండ్లింగ్ చేయుట, లెక్కించుట ప్రక్రియల నిర్వహించుటలో నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. శాసన మండలి ఎన్నికలు బ్యాలెట్ పేపరు, మొదటి ప్రాధాన్యత ఓటు నమోదు విధానం ద్వారా జరుగుతున్న నేపథ్యంలో ఓట్లు లెక్కింపు చాలా జాగ్రత్తగా చేపట్టాలన్నారు. అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు సమయానికి నిర్దేశిత ఆధిక్యం రాకపోతే, పోటీలో ఉన్న అతి తక్కువ మెజార్టీ వచ్చిన అభ్యర్థుల ఓట్లలో తదుపరి ప్రాధాన్యత ఓట్లను ఇతర అభ్యర్థులకు కేటాయిస్తూ కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. శాసన మండలి ఎన్నికలు 483 పోలింగ్ బూత్ లలో నిర్వహిస్తున్నందున ఓట్లు లెక్కింపుకు 28 టెబుల్స్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు, ప్రతి టేబుల్ కు కౌంటింగ్ సిబ్బందితో పాటు, టేబుల్ సూపర్వైజర్, రో ఇన్చార్జి, షిఫ్ట్ ఇన్చార్జి ని నియమించటం జరిగిందన్నారు. ఓట్లు లెక్కింపుకు మూడు షిఫ్టులలో ఉద్యోగులను నియమించటం జరిగిందన్నారు. కౌంటింగ్ టేబుల్ వద్దకు వచ్చిన బ్యాలెట్ బ్యాక్స్ ను నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సీల్, ఫారాలు తనిఖీ చేసి, అభ్యర్థుల ఏజెంట్లకు చూపించి బ్యాలెట్ పేపర్లును వెలుపలకి తీయాల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ పేపర్లు అత్యంత జాగ్రత్తగా హ్యాండ్లింగ్ చేయాలని, సక్రమంగా ట్రేలలో సర్దుకొని కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ఇచ్చిన హ్యాండ్ బుక్ను పూర్తిగా చదివి మార్గదర్శకాలను అవగాహన చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్లు లెక్కింపు సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన విధానాలపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం వద్ద కు వచ్చిన బ్యాలెట్ బాక్స్ లు తీసుకువచ్చినప్పుడు పోలింగ్ కేంద్రం, పోలైన ఓట్లు, తదితర వివరాలు పూర్తిగా సరిచూసుకొని బాక్స్ లు ఓపెన్ చేసి కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థులకు నిర్దేశిత ఆధిక్యం వచ్చే వరకు పదే పదే బ్యాలెట్ పేపర్లలో నమోదైన ప్రాధాన్యతను పదే పదే లెక్కించాల్సి ఉన్నందున, బాలెట్ పేపర్లు చాలా జాగ్రత్తగా హ్యాండ్లీగ్ చేయాలన్నారు.

సమావేశంలో గుంటూరు , పల్నాడు, బాపట్ల , ఎన్టీఆర్ జిల్లాల డిఆర్ఓ లు ఎస్ ఎస్ కే ఖాజావలి, మురళి , గంగాధర గౌడ్ , చంద్రశేఖర్, ఏలూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ముక్కంటి , కౌంటింగ్ పర్యవేక్షణ విధులు కేటాయించిన ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లా పరిధిలోని రెవెన్యూ డివిజన్ అధికారులు , కౌంటింగ్ విధులు కేటాయించిన అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వ్రాత పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ



నరసరావుపేట, మేజర్ న్యూస్

పల్నాడు జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశించారు. పల్నాడు జిల్లా నందు 48 సెంటర్ల నందు ఈ రోజు ఉదయం నుంచి ప్రారం భమైన ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరం పరీక్షల నేపథ్యంలో నరస రావు పేట పట్టణం లోని శ్రీ చైతన్య జూని యర్ కళాశాలలో జరుగు తున్న ఇంటర్మీడి యట్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఎస్పీ ఇంటర్మీడి యట్ వ్రాత పరీక్షలలో అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు విధులు నిర్వర్తించాలన్నారు.పరీక్షలు పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అందరు అప్రమ త్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అభ్యర్థులకు నిర్దేశించిన సమయం లోపు పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించాలన్నారు. అభ్యర్థు లను క్షుణ్ణంగా తనిఖీ చేసి సెల్ఫోన్లు,స్మార్ట్ వాచెస్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరా లను అనుమతికి వీల్లేదని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున అభ్యర్థులు మినహా ఇతరులను అనుమతించరాదని సూచిం చారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షలు ముగిసిన వరకు తెరవడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అభ్యర్థులు మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటివి పాల్పడకుండా పరీక్ష నిర్వాహ కులు, అధికారులు సమన్వయంతో పటిష్టంగా విధులు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ జెవి సంతోష్ గారు, నరసరావుపేట 1 వ పట్టణ సీఐ. ఎన్ వి చరణ్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025





పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్

ఈనెల 8 వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర హెూం మంత్రి శ్రీమతి వి. అనిత, రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్., గారు,గుంటూరు రేంజ్ ఐజిపి శ్రీ సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపిఎస్ గారి ఆదేశములతో మహిళా దినోత్సవ వారోత్సవాలు జరగనున్నాయి.ఈ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఈరోజు పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయం నందు శ్రీ పల్నాడు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని మహిళా పోలీసు సిబ్బందికి మరియు సచివాలయం మహిళా పోలీసులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ



SC,ST బాలికల వసతి గృహం సందర్శిస్తున్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు

కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా ఎస్పీ క్రంచి శ్రీనివాసరావు ఐపీఎస్ హాజరై మెడికల్ క్యాంపు ను ప్రారంభించడం జరిగింది.లి పోలీసు శాఖ నందు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని (.ఎస్పీ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు నిర్వహించుటకు గాను 1. డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ కంటి వైద్యశాల 2. కొండవీడు ENT హాస్పిటల్3. గాయత్రి స్కిన్ కేర్ వైద్యశాల 4. లిఖిత ఆర్థో వైద్యశాల 5. హన్విత జనరల్ వైద్యశాల 6. వసంత డెంటల్ కేర్ వైద్యశాల 7. హిమబిందు గైనిక్ వైద్యశాల వారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 151 మంది మహిళా సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. అనంతరం ఎస్పీ నరసరావు పేటలోని రైల్వే స్టేషన్ వద్ద గల SC,STబాలికల వసతి గృహాన్ని పరిశీలించి చట్టపరంగా ఏమైనా సమస్యలు ఉన్న యెడల తమ దృష్టికి వెంటనే తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) J.V. సంతోష్ , అదనపు ఎస్పి V. సత్తి రాజు, మహిళా పోలీస్ స్టేషన్ డి ఎస్పీ వీ.వెంకట రమణ ,వెల్ఫేర్. గోపీ నాథ్ ,అడ్మిన్ వీ. రాజా ,హెూమ్ గార్డ్ RI S. కృష్ణ పాల్గొన్నారు.

# కూటమి బడ్జెట్‌లో అన్నదాతకు అన్యాయం : అన్నెం పున్నారెడ్డి

### వైసీపీ పల్నాడు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:** ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ (రైతు భరోసా) ఇస్తామని ఎన్నికల హామీ భాగంగా ఊరు వాడ తిరిగి ప్రచారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు బడ్జెట్ లో అరకొర నిధులు కేటాయించడం వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం తేటతెల్లమైం దని వైసీపీ పల్నాడు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అన్నెం పున్నారెడ్డి విమర్శించారు. శనివారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అన్నదాత సుఖీభవ పథకానికి కావాల్సిన నిధులు 10.700 కోట్లు అవసరం కాగా, కేటాయించింది 6.300 కోట్లు మాత్రమే అని చెప్పారు. ధరల స్థిరీకరణ నిధికి కేవలం 300 కోట్లు, అదే మా ప్రభుత్వంలో మూడు వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధి, భూసారా పరీక్షలు చేసే అగ్రి ల్యాబ్ నిర్వహణకు నిధులు ఊసే లేదన్నారు. ఉచిత పంటల భీమాపై బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావన రాకపోవడం, స్వచ్ఛంద భీమా పథకానికి మొక్కు బడిగా నిధులు విధిలించారని ధ్వజమెత్తారు. అదే విధంగా రైతుభరోసా కేంద్రాల గురించి ఊసే ఎత్తని కూటమి ప్రభుత్వం, ఈ రాష్ట్రంలో 62 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్నారనే విషయం మరచిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయం దండగ అనే రీతిలో కూటమి ప్రభుత్వం బడ్జెట్ ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేక ఇప్పటకే రైతాంగం తీవ్రమైన నష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద కొన్ని వేల ఎకరాల్లో రెండో పంట సాగు చేస్తుం డగా, వారబందీగా సాగునీరు ఇస్తామని ప్రకటన చేసినట్లు తెలిపారు. ఇలా అన్ని విధాలా రైతులను అన్యాయం చేయడం జరిగిందని ఆరోపించారు. గతంలో మా ప్రభుత్వంలో కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతు భరోసా నిధులు ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు గడు స్తున్నా, కౌలు రైతులని ఇంతవరకు గుర్తించడం జరగలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట నియోజక వర్గం ఇంఛార్జి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని నేతలు, కార్యకర్తలతో కలిసి రైతు పోరుబాట కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వం పలనాడు జిల్లా ప్రాంత ప్రజలను మోసం చేస్తుంది



**వినుకొండ, మేజర్ న్యూస్:** రాష్ట్ర బడ్జెట్లో వరికపూడి శెల ప్రాజెక్టుకు నిధులు కేటాయించక పోవడానికి నైతికంగా వినుకొండ మాచర్ల ఎమ్మెల్యేలు, నరసరావుపేట ఎంపీ బాధ్యత వహించాలి. ప్రజా సంఘాలు డిమాండ్‌విను కొండ లోని ఎన్ ఎస్ పి కాలనీలో నిరసన కార్యక్రమం జరిగింది. పిడియం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి అధ్యక్షతన శుక్రవారం జరిగినఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్, పిడిఎం పల్నాడు జిల్లా కార్య దర్శి జి. రామకృష్ణ, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వినుకొండ పేరయ్య, పల్నాడు రైతు సంఘం నాయకులు కోలా నవజ్యోతి, ఎంసీపీ ఐయు మహిళా సంఘం నాయకురాలు గాదే కుమారి, ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు కుమార్ తదితరులు రాష్ట్ర బడ్జెట్లో వరికపూడి శెల ప్రాజెక్టుకు బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం, దానికోసం వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడకపోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయటమే అని, ఎన్నికలకు ముందు ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఒకరు, మరొకరు రాజకీయ సన్యాసం తీసుకుంటామని ప్రకటించడం, నేటి బడ్జెట్ మౌనం దాల్చడం పట్ల ప్రజా సంఘాలు తీవ్రంగా నిరసిస్తూ, ఈ నాయకులు నైతిక బాధ్యత వహించాలన్నారు. బొల్లాపల్లి ఎగువ పల్నాడు ప్రజలకి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియం రాష్ట్ర కమిటీ సభ్యులు కె. శ్రీనివాసరావు, వై. వెంకటేశ్వరరావు, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చికినం చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# రోగాలు రాకుండా నివారణకు టీకాలు

### వినుకొండ సహాయ సంచాలకులు బి.సరోజా దేవి



**వినుకొండ మేజర్ న్యూస్:-** పాడి రైతులు గాలి కుంటు, బ్రూసెల్లా టీకాలు తమ పశు వులకు వేయించుట ద్వారా వ్యాధుల వ్యాప్తిని ఆరికట్ట వోచ్చు అని వినుకొండ ప్రాంతీయ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరె క్టర్ డాక్టర్ బి.సరోజా దేవి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు గాలి కుంటు, బ్రూసెల్లా వ్యాధుల నివారణ టీకాలు కార్యక్రమం మార్చి 1 నుండి 30 వరకు వినుకొండ,నూజండ్ల మండలా ల్లోని అన్ని గ్రామాల్లో రెండు టీంలు పనిచేస్తాయని,ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి తో పాటు పశువైద్య సిబ్బంది పాల్గొని 3 నెలలు వయస్సు పైబడిన పశువులన్ని ంటికి ఉచితంగా టీకాలు వేయించుట జరుగుతుందని ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశుపోషకులు వ్యాధి నివారణ టీకాలు వేయించి పశువులకు వ్యాధులు రాకుండా కాపాడుకోవా లని కోరారు.


# త్రాగునీటి సరఫరాకి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

### - అధికారులను ఆదేశించిన నగర కమిషనర్

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సరఫరాకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, బిఆర్ స్టేడియం రిజర్వాయర్ దగ్గర పైప్ లైన్ లీకు మరమత్తులు శనివారానికి పూర్తి చేసి ఆదివారం ఉదయం నుండి సరఫరా అందిం చాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజి నీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. శనివారం బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పైప్ లైన్ లీకు మరమత్తులను, డొంక రోడ్ లోని 3 వంతెనల వద్ద జరుగుతున్న వంతెన పనులను, నగరాల్లో పింఛన్ పంపిణీని, అమరావతి రోడ్ ఐడి హాస్పిటల్ వద్ద అన్న క్యాంటీన్ ని పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో నగరంలో త్రాగునీటి సరఫరాలో ఏ సమస్య రాకుండా రిజర్వాయర్ల వారీగా ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పాత 600ఎంఎం డయా ఔట్లెట్ ఆర్సీసి డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ లీకు



మరమత్తు పనులను నిర్దేశిత గడువుకు ఒక రోజు ఆలస్యంగా పనులు ప్రారంభించినందున శని వారం నాటికి పూర్తి చేసి ఆదివారం ఉదయం నుండి సరఫరా జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. 3 వంతెనల దగ్గర జరుగుతున్న పనులను పరిశీలించి, రైల్ పేట నుండి వచ్చే డ్రైన్ నీటిని నేరుగా మేజర్ డ్రైన్ లోకి కలిపేలా నూతన కల్వర్ట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని, 3 వంతెనల వద్ద పెండింగ్ పనులు పూర్తి కావ డానికి రైల్వే ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని జిఎంసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరాల్లో పింఛన్ పంపిణీలో పాల్గొని సచివాలయ కార్యదర్శులు పింఛన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ అందిం చాలన్నారు. అనంతరం అమరావతి రోడ్ ఐడి హాస్పిటల్ వద్ద అన్న క్యాంటీన్ లో స్థానికులతో కలిసి టిఫిన్ చేసి ఆహార నాణ్యతపై ప్రజలను అడిగి తెలుసుకొని క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాన్ని ఆన్ లైన్ లో తెలిపారు. ప్రతి రోజు క్యాంటీన్ కి వచ్చే వారి సంఖ్యకు అనుగుణంగా ఆహారం ఇండెంట్ తెప్పించుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూదని సిబ్బందికి స్పష్టం చేశారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈలు నాగభూషణం, కళ్యాణరావు, ఏసిపి మల్లిఖార్జున, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# అటెండర్ షేక్ కాలేషకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగి తన సర్వీస్ సమయంలో కుటుంబ సభ్యుల కంటే కార్యాలయ సిబ్బందితోనే ఎక్కువ అనుబందం కల్గి ఉంటారని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఉద్యోగ విరమణ చేస్తున్న జిఎంసి ఇంజినీరింగ్ విభాగ అటెండర్ షేక్ కాలేష ని కమిషనర్ చాంబర్లో అభినందించి, పిఎఫ్ బెనిఫిట్స్ చెక్ లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ షేక్ కాలేష ఆఫీస్ అటెండర్ గా 34 ఏళ్లపాటు సర్వీస్ చేశారని, ఉద్యోగ విరమణ అనంతరం మంచి ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితం గడపాలని కోరుకుంటున్నామన్నారు.

కాలేషకు కార్యాలయం నుండి అందాల్సిన గ్రాట్యూటీ, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ వేగంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగ సూపరిండెంట్ ని ఆదేశించామన్నారు.

కార్యక్రమంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈ ఈ సుందర్రామిరెడ్డి, ఏఈలు వెంకటేశ్వరరావు, ప్రసాద్, సూపరిండెంట్ ఎస్ఎన్ ప్రసాద్, అకౌంటెంట్ నమ్రత్ కుమార్ పాల్గొన్నారు.

# మంచినీటికి కటకట

## - ప్రజలను దోచుకుంటున్న మినరల్ వాటర్ యజమానులు




**పెదకాకాని,మేజర్ న్యూస్** అసలే ఎండాకాలం మంచినీటిని రెండు రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. దీనికి తోడు పైపులు రెండు రోజులకి మూడు రోజులకి పైపులైన్లు రిపేర్ల పేరుతో మూడు,నాలుగు రోజులు పైపులైన్లలో నీటిని వదలక అల్లాడుతున్నారు. మండల పరిధిలోని వినిగండ్ల గ్రామపంచాయతీలో ప్రస్తుతం 8 వేల పైనే జనాభా ఉన్నారు.గ్రామంలో ప్రస్తుతం కుళాయి కనెక్షన్లు సుమారు 2వేలు ఉన్నాయి. సుమారు 23 సంవత్సరాల క్రితం అప్పటి జనాభాకు అనుగుణంగానే రెండు ట్యాంకులు నిర్మించారు. ఒకటి వెనిగండ్ల పి హెచ్ సి వద్ద రెండు లక్షల కెపాసిటీతో ట్యాంక్ నిర్మించారు. మరొకటి చెరువు వద్ద 60 వేల కపాసిటీతో మరో టాక్ ని నిర్మించారు. అప్పుడు కుళాయి కనెక్షన్లు కేవలం 300 కుళాయి కలెక్షన్లు ఉన్నాయి. అప్పటి పైపు లైన్ నుండి నీరు సరఫరా అవుతున్నాయి. ఆ పైపు లైన్ అప్పుడప్పుడు పగలడం,లీకేజీలు రావడంతో ఒక్కొక్కసారి రెండు రోజులు కూడా నీరు అందమని ఎన్నో ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ నిధులు సుమారు రూ. 1 కోటి 70 లక్షల నిధులు ఉన్నాయి ఉన్నాయని,ప్రస్తుత జనాభా అనుగుణంగా వాటర్ ట్యాంకులు బ్యాంకులు నిర్మించే ఆవశ్యత ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

## గరంలో అనధికారిక నాటుకోళ్లు, చేపలు, మాంస విక్రయాలు చేస్తే భారీ జరిమానా

### - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని రోడ్లపై నాటు కోళ్ళు, చేపల, మాంస అనధికార విక్రయాలు చేయడానికి వీలులేదని, డివిజన్ల వారీగా అనధికార విక్రయాలు జరగకుండా ప్రజారోగ్య అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివా సులు శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని ప్రధాన, అంతర్గత రోడ్లపై అనధికారిక నాటుకోళ్ళు, చేపలు, మాంస విక్రయాలు జరగకుండా ప్రజారోగ్య అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార విక్రయాలు చేసే వారికి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించటమే కాకుండా చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. మాంస విక్రయదారులు తప్పనిసరిగా నగరపాలక సంస్థ నుండి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పొంది వ్యాపారం నిర్వహించుకోవాలని, లైసెన్స్ లేని షాపులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనధికార మాంస విక్రయాలను అరికట్టుటకు శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు బృందాలుగా ఏర్పడి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే మాంస విక్రయ షాపుల యజమానులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మాంసంపై దుమ్ము, ధూళి పడకుండా మెస్ లను కట్టి ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలన్నారు.

### జిల్లా కమిషనర్ వారి ఆదేశాల మేరకు ఇంటింటి నుండి

## తడి చెత్త - పొడి చెత్త సేకరణ

**మేజర్, న్యూస్ నకరికల్లు** ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నకరికల్లు మండలంలోని అడ్డరోడ్డు వద్ద జరుగుతున్న సేకరణను ఈవో ఆర్డి శివ ప్రసాద్ పరిశీలించటం జరిగింది.. సేకరించిన చెత్తను ఊరు వెలుపున వున్న చెత్త నుండి సంపద తయారు కేంద్రం వద్దకు చేర్చాలన్నారు.. ఈ విధంగా తడి చెత్తు పొడి చెత్త వేరు చేసే విధానమును ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రీన్ అంబాసిడర్లకు మరియు పంచాయతీ కార్యదర్శులకు శివప్రసాద్ సూచించారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్ మరియు గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఏం మాత్రం ఊతం ఇచ్చే విధంగా లేదు

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు




**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఏమాత్రం ఊతం ఇచ్చే విధంగా లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ఈ కాలంలో మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఆవేదనకు గురవుతుంటే, వారికి భరోసా కల్పించే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అదేవిధంగా ధరల స్థిరీకరణ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ మిర్చి కనీసం 20వేలకు తగ్గకుండా కొనుగోలు చేసి రైతును ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు శనగ, కంది రైతులు సరైన ధర లేక దిగాలు పడ్డ పరిస్థితుల్లో వారికి ఏమాత్రం స్వాంతన కలిగించే విధంగా ఈ బడ్జెట్ లేకపోవటం రైతుల పట్ల, వ్యవసాయ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంద న్నారు. అన్నదాత సుఖీభవ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే రూ.20 వేలు ఇస్తుందని చెప్పిన పాలకులు నేడు కేంద్రంతో కలిపి రూ. 20 వేలు చెల్లిస్తామనటం రైతులను దగా చేయటమేనని విమర్శించారు. ప్రధానంగా పలనాడు జిల్లాలో 100 గ్రామాలకు తాగునీరు, లక్ష ఎకరాలకు సాగునీరు అందించే పలనాడు వరప్రసాదాయనిగా పిలవబడు తున్న వరికపుడిశల ప్రాజెక్టు శంకుస్థాపనలకే పరిమితమ వుతుంది తప్పా బడ్జెట్లో నిధులకు మాత్రం నోచుకోవటం లేదని, దీన్నిబట్టి వెనకబడిన ప్రాంతాల పట్ల సాగునీటి ప్రాజెక్టుల పట్ల పాలకుల చిత్తశుద్ధిని తెలియజేస్తుందని విమర్శించారు. రైతును రాజును చేస్తామనేటటువంటి ఊక దంపుడు మాటలు మాని, చేతల్లో రైతులకు భరోసా కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాబోయే కాలంలో రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## లింగా నిర్ధారణకు పాల్పడితే కేసులు

### : పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** లింగ నిర్ధారణకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు హెచ్చరించారు, శనివారం జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు, జిల్లావ్యాప్తంగా అన్ని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు175 ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రిలో లింగ నిర్ధారణ చట్టం పరిధి కింద అనుమతులు ఇవ్వడం జరిగింద న్నారు ఆ సెంటర్లలో రికార్డులు సక్రమంగా అమలు చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సూచించారు.

## ఈ బడ్జెట్ తో అన్ని వర్గాలకు మేలు జరుగుతుంది



**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాలకు మేలు జరుగుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు అన్ని రంగాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్ ఉందని ఆయన ప్రశంసించారు తల్లికి వందనం పాఠశాల విద్య ఉన్నత విద్య ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దీపం పథకం మధ్యాహ్న భోజన పథకం అన్నదాత సుఖీభవ తో పాటు పలు రంగాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్ ఉందని ఆయన పేర్కొన్నారు గతంలో ఎన్నడూ కూడా ఇటువంటి బడ్జెట్ ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఈ బడ్జెట్ను రూపొందించారని పేర్కొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాల అప్లికేషన్ అవగాహన కార్యక్రమం

**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్వర్గీయ బాబు జగ్జీవన్ విగ్రహం వద్ద కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ గురుకుల రెసిడెన్సీ యల్ పాఠశాల అప్లికేషన్ అవగాహన కార్యక్రమం జరిగింది. డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరు అమర్నాథ్ మాట్లాడుతూ బాలబాటలో బాగంగా అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎంట్రెన్స్ మోడల్ పేపర్ రిలీజ్ చేయటం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం దళితుల్లో విద్యా ద్వారా సామాజిక సమానత్వం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంతోనే కార్డ్ సంస్థ 40 సంవత్సరాలుగా పల్నాడు ప్రాంతంలో కృషి చేస్తుందని, దీనిలో భాగంగా బాలపాట ద్వారా అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు అప్లికేషన్ పరిచయం చేస్తూ అప్లికేషన్ చివరి తేదీ 6/3/2025 తేదీ గనుక సమయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరగా యస్ సి, యస్ సి. బీ సి,మైనార్టీలు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలని కోరుతూ పల్నాడు ప్రాంతంలో విద్య ద్వారానే మన జీవితాలు మారుతాయి అని 'బాలలు బాలికలు ' దీన్ని దృష్టిలో ఉంచుకొని స్కూలు, హాస్టల్ ఒకే క్యాంపస్ లో గనుక ఈ సదా వాకాశాన్ని వినియోగించుకొని అప్లై చేసి ఈ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ వచ్చేనెల6/4/2025 న ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జరుగుతుందని కావున పిల్లల బాగా చదువుకొని అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు ఉత్తీర్ణులు కావాలని సీటు సంపాదించడం సిద్ధపటం కోసమని మోడల్ పేపర్ అనేది




మేము తీసుకొచ్చాం దీని ద్వారా పరీక్షలు రాసి సీటు సాధించి ముఖ్యంగా కార్డ్స్ సంస్థ ఎడ్యుకేషన్ కోసం గురుకుల పాఠశాలలో చాలాచోట్ల పనులు పనిచేస్తామని జిల్లాల్లో 21 గురుకుల పాఠశాలలో ఉన్నాయని వాటిలో అమ్మాయిలకు, అబ్బాయిలకు వేరు వేరుగా స్కూల్స్ ఉన్నాయని పల్నాడుజిల్లాలో ఉన్న లెవిన్ నగర్, గాంధీనగర్, 'మిలిటరీకాలనీ, శ్రీనివాస్ కాలనీ,ముఖ్యంగా స్లమ్ ఏరియాలో ఉన్నపేద ప్రజలందరూ దళితులు చదువుతోనే చైతన్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రచార సేవాసమితి అధ్యక్షులు దేగల అబ్రహం, మీసాల సాగర్, బాలబాట కోఆర్డినేటర్ వినుకొండ సునీల్, దేగల మరియదాసు, డా" షేక్ సుభాని, బైరపోగు సురేష్ తాళ్లూరి చందు పాల్గొన్నారు.

## వర్గీకరణ ఫలాలు అందరికీ అందేవరకు పోరాడతాం




**తెనాలి, మేజర్ న్యూస్**

ఎస్సీ వర్గీకరణ సాధన ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగం వృధాకా నివ్వమని వర్గీకరణ ఫలాలు అందరికీ అందేవరకు పోరా డతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలకా కిరణ్, టిడిపి జిల్లా ఎస్సీ సేల్స్ మాజీ అధ్యక్షులు సొపాటి కిరణ్ లు పేర్కొన్నారు. స్థానిక చెంచుపేట లోని ఇందిరాకాలనీలో ఉన్న బాబు జగజ్జీవన్ రాం విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ అమరులకు శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం అనేక మంది తమ ప్రాణత్యాగం చేశారని ఎంతో మంది జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు రెండు తెలుగు రాష్ట్రాలు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు బొబ్బిళ్లపాటి ప్రసాద్ మాట్లాడుతూ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన అమరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమరుల త్యాగం వృధా కానివ్వమన్నారు. తొలుత బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తంగిరాల మరియదాసు మాదిగ, కొక్కిలిగడ్డ మనోజ్ మాదిగ, టీడీపీ నాయకులు కొమ్మూరి వెంకటేశ్వర్లు, గాజులవర్తి సురేష్, అత్తోట ప్రసాద్, పినపాటి రత్నరాజు, తదితరులు పాల్గొన్నారు. మాస్ ఆధ్వర్యంలో కొలకలూరులో ఎమ్మార్పీఎస్ అమరులకు నివాళులర్పించారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామ మెయిన్ సెంటర్ వద్ద మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నం ధర్మారావు మాదిగ మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధనలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అసెంబ్లీపై దాడి చేసిన వ్యక్తి పొన్నాల సురేంద్ర మాదిగ అని గుర్తు చేశారు. దేశంలో రెండే బలమైన ఉద్యమాలని ఒకటి స్వాతంత్ర్య ఉద్యమం,రెండోది ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని చెప్పారు. మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ కూచిపూడి మోహన్ మాదిగ మాట్లాడుతూ జాతి కోసం ప్రాణాలర్పించిన మృతవీరులను మాదిగ జాతి ఎప్పటికి గుర్తుంచుకుంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా వర్గీకరణ అమలైన రోజు వీరి ఆత్మలకు శాంతి కలుగుతుందని ఆ విదంగా ఏపీ సర్కార్ పై మంద కృష్ణ మాదిగ ఒత్తిడి తేవాలని అన్నారు. కార్యక్రమంలో మాదిగ అభివృద్ధి సంక్షేమ సంఘ మండల అధ్యక్షుడు ఉన్నం సన్నీ మాదిగ, కోలంటి దాసు మాదిగ, ఉన్నం గోపి మాదిగ, ఉన్నం ఆంథోని మాదిగ, ఉన్నం ఇమ్మానియేలు మాదిగ, కూచిపూడి కిరణ్ మాదిగ, యడ్లపల్లి విక్కీ మాదిగ, లంక బబ్లు మాదిగ ఉన్నారు.

## పన్నులు చెల్లించకుంటే ఆస్తులు జప్తు

**నరసరావుపేట,మేజర్ న్యూస్** 2024-2025 ఆర్థిక సంవత్సరము మార్చి 31వ తేదీ తో ముగుస్తునందున్న నరసరావుపేట పురపాలక సంఘమునకు చెల్లించవలసిన ఆస్థిపన్నులు, ఖాళీ స్థలం పన్నులు మరియు నీటి చార్జీల బకాయిలు చెల్లించలని చెల్లించనిచో ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం-1965 అనుసరించి బకాయిలు ఉన్న సంబంధిత యాజమానుల ఆస్తులు జప్తు చేస్తామని నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు అన్నారు.

బకాయిపడి ఉన్న అసెస్మెంట్ దారుల ఇళ్లకు గల అత్యవసర సర్వీసు అయిన కుళాయిలను డిస్ కనెక్షన్స్ చేయబడుతున్నదని తెలిపారు. పట్టణంలో పన్నులు చెల్లించినవాల్సిన వారు పురపాలక సంఘ కార్యాలయ ట్రెజరీ నందు గాని/ వార్డు సచివాలయములలో గాని, ఆన్లైన్ నందు www.cdma.ap. gov.in వెబ్సైట్ నందు గాని చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వ సెలవు దినములలో కూడ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పురపాలక సంఘ కార్యాలయము నందు ప్రత్యేక కౌంటర్లను మరియు వార్డు సచివాలయముల పరిధిలో మొబైల్ కౌంటర్లు ఏర్పాటు చేయడమైదని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# కనిపించిన నెలవంక

## - రంజాన్ మాసం ప్రారంభం
## - రేపటి నుంచి ఉపవాస దీక్షలు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం రానే వచ్చింది. శనివారం సాయంత్రం నెలవంక దర్శనమివ్వడంతో గుంటూరు జిల్లా అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం తెల్లవారు జాము నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభంకానున్నాయి. ఇస్లాం మతంలో రంజాన్ నెలకు విశేష ప్రాధాన్యత ఉంటుంది. సమత, మమతల కలయికగా.. దానధర్మాలకు ప్రతీకగా.. రంజాన్ మాసం నిలుస్తుంది. ఇస్లాం మతానికి మూలధారమైన ఖురాన్ ఈ నెలలోనే ఆవిర్భవించింది. ఈ నెలలో ఇస్లాం మత సూత్రాలకు ముస్లింలు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక శైలిలో జీవనాన్ని గడుపుతారు. అరబ్బీలో 'రమ్జ' అంటే కాల్చడమని అర్థం. నెలపాటు ఉపవాస దీక్షలతో శరీరం, ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతోపాటు సర్వపాపాలు దహించుకుపోతాయని ముస్లిం మతపెద్దలు చెబుతారు. మహ్మద్ ప్రవక్త(స.అ.సం) బోధించిన నియమాల ప్రకారం 'సహర్' నుంచి 'ఇఫ్తార్' వర కు నీళ్లు కూడా తాగకుండా ఉపవాసం ఉంటారు. రంజాన్‌ను పార్సి భాషలో రోజా, అరబ్బీలో సౌమ్ అని పిలుస్తారు. పవిత్ర ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన దినం కూడా రంజాన్ మాసం లోనే ఉండడం విశేషం. జిల్లా వ్యాప్తంగా మసీదులను విద్యుద్దీ పాలతో సుందరంగా అలకరించారు. హలీం దుకాణాలు వెలిశాయి.

### ఐదు సూత్రాలు

కలిమా, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లాంకు మూలస్తంభాలు. హజ్ తప్ప మిగతా నాలుగు సూత్రాలు అమలయ్యేది ఒక రంజాన్ నెలలో మాత్రమే. ఆర్థిక స్థోమత ఉన్న వారు తప్పకుండా హజ్ యాత్ర నియమాన్ని కూడా సంపూర్ణం చేయాలి. ఇస్లాంలోకి ప్రవేశించే మార్గమే కలిమా. నమాజ్‌ను నిత్యం ఐదు పూటలు పాటించాలి.రోజా, జకాత్ (దానధర్మాలు) వంటి వాటికి రంజాన్ మాసంలోనే గొప్ప అవకాశం. నమాజ్ లేనిదే రోజా సంపూర్ణం కాదు. ప్రతి నమాజ్‌లోనూ కలిమా పఠనం జరుగుతుంది.హజ్ తప్పా మిగతా మూల స్తంభాలను నిలబెట్టడంలో రంజాన్ మాసం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉపవాసాలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది.

### సమయపాలన ముఖ్యం

ధర్మనిష్టతో ఉపవాసాలు ఉండాలి. నిర్ణీత సమయాల్లోనే సహర్, ఇఫ్తార్ పాటించాలి. అందరూ ఒకేసారి కచ్చితమైన వేళలు పాటించేందుకు వీలు గా సైరన్ మోగిస్తారు. ఉపవాసంలో మంచినే పాటించాలి. చెడుకు దూరంగా ఉండాలి. ఐదు పూటలా విధిగా నమాజ్ చేయాలి. ఖురాన్ పఠనం, సా రాంశంపై అవగాహన, అల్లాహ్ నామస్మరణ, అ ల్లాహ్ చింతన ఆచరించాలి. రంజాన్‌లో చేసే ఏ పవిత్ర కార్యాలకైనా 70 రెట్ల పుణ్యం లభిస్తుందని నమ్మకం. ఈ మాసం చివరిలో ప్రతి ముస్లిం ఫిత్రా దానం చెల్లించుకోవాలి. ఆర్థిక స్థోమత ఉన్న వారు జకాత్ దానం చేయాలి. మత గ్రంథాల ప్రకారం వయోజనులైన స్త్రీ, పురుషులు విధిగా రోజా దీక్ష పాటించాలి. వృద్ధులు, పిల్లలు, వ్యాధిగ్రస్తులు, ప్ర యాణంలోకి ఉన్న వారికి మినహాయింపు ఉంటుంది. రంజాన్ మాసంలో 27వ రోజు షబ్-ఏ-ఖదర్ రాత్రి జరుపుతారు. ఈ రాత్రుల్లో జాగారం ఉండి ప్రార్థన జరిపితే వెయ్యి నెలలపాటు నమాజ్ చేసినట్లు ముస్లింలు భావిస్తారు.

### ఖురాన్ పఠనం.

అన్ని మసీదుల్లోనూ తరావీహ్ నమాజ్ లో ఖురాన్ పఠనం చేస్తారు. పవిత్ర ఖురాన్‌లో 30 పారాలుంటాయి. రోజుకు ఒక పారా చొప్పున నెల మొత్తానికి సరిచేస్తారు. ప్రస్తుత కాలంలో ఖురాన్ కంఠస్తం చేసే (హాఫీజ్‌ల) సంఖ్య మెరుగ్గా ఉండడంతో ప్రతి మసీదులోనూ రంజాన్ మాసంలో ఒక హాఫీజ్‌ను ఏర్పాటుచేసుకొని నెల మొత్తం సంపూర్ణంగా ఖురాన్ పఠనంతోనే తరావీ నమాజులు చేయనున్నారు.



# శివాలయములో ముగిసిన బ్రహ్మోత్సవాలు

## - పుష్పశయ్య అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు

**పెదకాకాని, మేజర్ న్యూస్ :-**

పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో చివరిరోజు శనివారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు పుష్పశయ్య అలంకారములో భక్తులు దర్శించుకున్నారు.సుప్రభాతసేవ, హారతులు, మహన్యాస పూర్వక ఏకాథ రుద్రాభిషేకము, మహానివేదన జరిగినవి. సా. గం. 4 నుండి ఆలయ ప్రాంగణములో బ్రహ్మోత్సవములలో భాగముగా చదుర్వేద పారాయణ వేదసదస్యము నిర్వహించారు. వేదపండితులను, అర్చకస్వాములను ఘనముగా సత్కరించినారు. గం.6 నుండి పంచహారతులు, ద్వాథ ప్రదిక్షణములు, పుష్పశయనోత్సవము, ఫలప్రదానములు, దంపతులకు తాంబూ లములు, పవళింపు సేవలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ములు విజయవంతము అయినట్లు ఆలయ ఉపకమీషనరు గోగి నేని లీలాకుమార్ తెలిపారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు ద్విగిజయ ముగా నిర్వహించుటకు సహాకరించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు, పత్రికా ప్రతినిధులకు, స్వచ్చంధ సంస్ధ సభ్యులకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నేత్ర వైద్యసేవలకు విశేషస్పందన



**తెనాలి, మేజర్ న్యూస్** సామాజిక సేవా దృక్పథంతో సేవా సంస్థలు స్పందిస్తున్న తీరు అభినందనీయమని లెఫ్టినెంట్ కల్నల్ జె మహేష్ పేర్కొన్నారు. మండలంలోని కొలకలూరు గ్రామంలో శనివారం జగజ్జీవన్ రామ్ రీడింగ్ రూమ్ లో డొనేట్ ఫర్ పూర్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంకు లెఫ్ట్ నెంట్ కల్నల్ మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజం పట్ల బాధ్యతతో యువత స్పందించడం అభినందనీయమన్నారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యమని అందుకుపాఠశాల విద్యార్థులతో కలిసి పనిచేయడం మంచిదని సూచించారు. నేత్ర వై ద్యులు డాక్టర్ మాధవి లత మాట్లాడుతూ కంటికి సంబంధించి అనేక సమస్యలు ఉంటాయని వాటిలో శుక్లాలు, నీటి కాసులు, కంటి చూపు మందగించటం వంటి సమస్యలు ప్రధానమైనవన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు కనీసం ఏడాదికి ఒకసారైనా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టర్ పూజిత మాట్లాడుతూ డొనేట్ ఫర్ పూర్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ప్రభాకరరాజు జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. తనతో పాటు జొన్నలగడ్డ ఆదర్శ్, అనుపమ్,వారి మిత్రబృందం ,సంస్థ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నట్లు చెప్పారు.సంస్థ అధ్యక్షులు ఎల్బి రాకేష్ మాట్లాడుతూ 2019లో ప్రారంభించిన సంస్థ, నాటినుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.వైద్యపరీక్షల అనంతరం, మందులు, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేశారు.ఆపరేషన్ అవసరమైన వారికి తెల్ల రేషన్ కార్డు ఉంటే ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ లో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వైద్యబృందం వెల్లడించారు. కార్యక్రమంలో జి రోహిత్,ఎం. రాజ్ కుమార్, ఎస్ వినయ్ కుమార్, వై రవి కిరణ్, ఎం వెంకటేశ్వరరావు, ఎస్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అస్థి వివాదంలో పెదనాన్నపై దాడి

**తెనాలి, మేజర్ న్యూస్**

ఆస్థి వివాదం నేపథ్యంలో పెదనాన్నపై యువకుడు కత్తితో దాడి చేసి గాయపర్చిన సంఘటన పట్టణంలోని సుల్తానాబాద్ లో చోటుచేసుకుంది. త్రీ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ సుల్తానాబాద్‌కు చెందిన శివనాయక్‌కు ఇంటి స్థలం విషయమై అతని తమ్ముడితో విభేదాలున్నాయి. ఈ నేపథ్యంలో శివనాయక్‌పై అతని తమ్ముడి కొడుకు కార్తీక్ నాయక్ శనివారం కత్తితో దాడి చేసి గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు త్రీ టౌన్ ఎస్ఐ ప్రకాశరావు తెలిపారు.



# నేటి నుంచి రంజాన్ మాసం ఉపవాస దీక్షలు - అబ్దుల్లా

**మాచవరం,మేజర్ న్యూస్:**

ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం రానే వచ్చింది. శనివారం సాయంత్రం నెలవంక దర్శనమివ్వడంతో మాచవరం మండ లంలో పిన్నెల్లి తురకపాలెం గంగిరెడ్డిపాలెం పిల్లుట్ల మాచవరం మొర్జంపాడు రేగులగడ్డ పలు గ్రామాల్లో అంతటా రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ఆదివారం ప్రారంభంతో రంజాన్ పండుగ వాతావరణం నెలకొంది అని హాఫ్ సాబ్ షేక్ అబ్దుల్లా అన్నారు.

ఆదివారం తెల్లవారుజాము నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభంకానున్నాయి. ఇస్లాం మతంలో రంజాన్ నెలకు విశేష ప్రాధాన్యత ఉంటుంది. సమత, మమతల కలయికగా.. దానధర్మాలకు ప్రతీకగా.. రంజాన్ మాసం నిలుస్తుంది. ఇస్లాం మతానికి మూలధారమైన ఖురాన్ ఈ నెలలోనే ఆవిర్భవించింది. ఈ నెలలో ఇస్లాం మత సూత్రాలకు ముస్లింలు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక శైలిలో జీవనాన్ని గడుపుతారు. అరబ్బీలో 'రమ్జ' అంటే కాల్పడమని అర్థం.

నెలపాటు ఉపవాస దీక్షలతో శరీరం, ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతోపాటు సర్వపా పాలు దహించుకుపోతాయని ముస్లిం మతపెద్దలు చెబుతారు. మహ్మద్ ప్రవక్త(స.అ.సం) బోధించిన నియమాల ప్రకారం 'సహర్' నుంచి 'ఇఫ్తార్' వర కు నీళ్లు కూడా తాగకుండా ఉపవాసం ఉంటారు. రంజాన్‌ను పార్సి భాషలో రోజా, అరబ్బీలో సౌమ్ అని పిలుస్తారు. పవిత్ర ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన దినం కూడా రంజాన్ మాసంలోనే ఉండడం విశేషం.



# విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

**చేబ్రోలు, మేజర్ న్యూస్**



చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ విభాగంలోని సీఎస్ఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫె సర్ గాదె వీరభద్రాచారికి తమ యూనివర్సిటీ ఈఈఈ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగ భూషణ్ శనివారం తెలిపారు. ఈయన "డెవలప్ మెంట్ ఆఫ్ లీస్ట్ స్క్వేర్స్ రెగ్రిషన్ బేస్డ్ ఏఎల్‌వో టెక్నిక్ ఫర్ ద బెస్ట్ ఆప్టిమల్ సొల్యూషన్ ఆఫ్ ఓఆర్‌పీడీ అండ్ ఈఎల్‌డీ ప్రాబ్లమ్స్ ఇన్ పవర్ సిస్టమ్స్" అనే అంశంపై పరిశోధన చేశారని తెలియజేసారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్‌లోని ప్రొఫెసర్ మెర్సి రోసలీనా గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం ఎస్‌సీఐ-2, స్కోపస్ జర్నల్స్-1, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లు 2 ప్రచురించారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టాపొందిన గాదె వీరభద్రాచారిను విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# నాటు సారా నిర్మూలనకు సహకరించండి

**నరసరావుపేట, మేజర్ న్యూస్**

నాటు సారా నిర్మూలనకు సహకరించాలని నరసరావుపేట ఎక్సైజ్ సూపరిండెంట్ మణికంత అన్నారు. శనివారం నెకరకల్లు మండలం చేజర్ల గ్రామంలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మణికంత మాట్లాడుతూ నాటు సారా సేవించడం వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కె. సోమయ్య, విలేజ్ వెల్డర్స్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# స్వచ్ఛ గుంటూరు మీ బాధ్యత.. మీ సమస్యలు నా బాధ్యత

## ఎమ్మెల్యే నసీర్ ను కలిసిన పారిశుధ్య కార్మికులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు నగరంలోని తూర్పు ఎమ్మెల్యే మొహ్మద్ నసీర్ ఇంటి వద్దకు శనివారం ఉదయాన్నే వేకువ కిర ణాలు వచ్చీరాకముందే పారిశుధ్య కార్మికులు క్యూక ట్టారు. వీరు వచ్చారని తెలిసీతెలియగానే ఎమ్మెల్యే నసీర్ వారి వద్దకు వచ్చి నమస్కరించి అందరినీ పల కరించారు. దీంతో "అయ్యా మేము ఉంటున్న ప్రాంతా నికి , పని చేసే ప్రాంతానికి చాలా దూరం ఉంటుంది. టైముకు వెళ్లి రావడానికి ఇబ్బందిగా ఉంది. వచ్చే డబ్బుల్లో ఆటోలకే కొంత పోతుంది. మేము ఉండే ప్రాంతంలోనే పని చేసేట్టు చూడండయ్యా ' అంటూ రెండు చేతులో జోడించి కార్మికులు ఎమ్మెల్యేను వేడుకున్నారు. సమస్యను సావధానంగా ఆలకించిన ఎమ్మెల్యే కమిషనర్ తోపాటు సీఎంహెచ్ వోకు ఫోన్ కలిపారు. పారిశుధ్య కార్మికుల ఆధార్ కార్డులను పరిశీలించి, వారు నివాసం ఉండే ప్రాంతాలకు దగ్గరగా డ్యూటీలు కేటాయించాలని సూచించారు. ఈ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, గుంటూరును స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరులో పారిశుధ్య కార్మికులకు అవసరమైన పుష్ కాట్ లు, డస్ట్ బిన్లు వంటి సామగ్రి సమకూర్చామని, పీఎఫ్ వంటి సమస్యలను పరిష్కరించామని తెలిపారు. కార్మికుల భద్రత, శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. దీంతో కార్మికులు సంతోషంగా వెనుదిరిగారు.

# సత్తెనపల్లిలో నకిలీ లేబర్ ఆఫీసర్

సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలో నకిలీ లేబర్ ఆఫీసర్ హల్చల్ చేశాడు. దుకాణాల లైసెన్సు రెన్యువల్ పేరిట పలు షాపుల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డాడు. అయితే నకిలీ ఆఫీసర్ను గుర్తించిన వ్యాపారులు పోలీసులకు సమాచారం అందించారు. ముప్పాళ్ళకు చెందిన కందుల వెంకయ్య మూడు రోజులుగా సత్తెనపల్లిలో పలు దుకాణాల్లో లైసెన్స్ రెన్యువల్ పేరిట తనిఖీలు చేపట్టాడు. షాప్ రెన్యువల్ కాలం ముసిందని రెన్యువల్ చేసేందుకు 1000 రూపాయలు అవుతుందని పలు దుకాణాల దగ్గర మామూలు వసూలు చేశాడు. అతని తీరుపై అనుమానం కలిగిన షాప్ యజమానులు కార్మిక శాఖ అధికారులు తెలియజేశారు. తమ శాఖ అటువంటి చర్యలేవి చేపట్టలేదని చెప్పటంతో లైసెన్స్ రెన్యువల్ పేరిట వసూలు చేస్తున్న వ్యక్తి నకిలీ అని వ్యాపారస్తులు గుర్తించారు. కార్మిక శాఖ అధికారుల ఫిర్యాదు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎన్ఎస్పీ సూపరిండెంట్ ఇంజినీర్ సస్పెండ్

**నరసరావుపేట, మేజర్ న్యూస్**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు లింగంగుంట్ల ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు ఉత్వర్వులు జారీ చేసింది.

సెలవు తీసుకోకుండానే ఉన్నతాధికారులకు, కలెక్టర్‌కు, మాచర్ల, గురజాల ఎమ్మెల్యేలకు, సాగర్ ప్రాజెక్టు కమిటీ రైతులకు అందుబాటులో లేకపోవడంపై వారు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సంక్రాంతి శుభాకాంక్షలు..

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |